జడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్ 27 ప్రభాతవార్త : ప్రజా సమస్యలను చర్చించేందుకు ఏర్పాటు చేసిన జడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా వేయడం జరిగిందని జిల్లా చైర్ పర్సన్ తీగల అనితా హరి నాథ్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్ర తి మూడు నెలలకొకసారి నిర్వహించే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి కోరం లేకపోవడంతో సభ వాయిదా వేసినట్లు ఆమె వెల్లడించారు. తిరిగి ఎప్పుడు నిర్వహించాలో త్వరలో తేదిని ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో దిలిప్ కుమార్, జడ్పీటీసీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

బిజెపిలో చేరిన చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

-చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగురడం ఖాయం
-పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి
-కార్యకర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపు


చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నంబిజెపిలోకి కండువాను కప్పి అహ్వానిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

చేవెళ్ళ, అక్టోంబర్ 27, ప్రభాతవార్త
భారతీయ జనతాపార్టీలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెస్ రత్నం చేరారు.శుక్రవారం నగరంలోని బిజెపి కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డిలు బిజెపి జెండాను కప్పి పార్టీలోకి అహ్వానించారు. పెద్ద ఎత్తున మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అనుచరులతో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగురం ఖాయమని, ప్రతి ఒక్కరు పార్టీ అభ్యర్థి విజయం కు పాటుపడాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలను ప్రజలు నమ్మ డంలేదని, రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. ప్రదాన మంత్రి నరేంద్రమోడీ ఆద్వర్యంలో దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చేందిం దన్నారు. తెలంగాణలో కుటుంబ పాలనతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన, చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్యకుటంబ పాలన సాగుతుందని, కుటుంబ పాలనకు చమ రగీతం పాడాలన్నారు. చేవెళ్ల ప్రజలకు సేవ చేసేందుకు మాత్రమే రాజకీయంలోకి వచ్చానని, గోంతు లో ఊపిరి ఉన్నంత వరకు సేవ చేస్తానన్నారు.తన కుటుంబ సభ్యులు ఎవరు కూడ రాజకీయాల్లో లేరని, నాకు చేవెళ్ల గడ్డనే రాజకీయ బిక్షను పెట్టిందన్నారు. పార్టీ కోసం నిరంతరం పాటుతామని, కార్యకర్తలకు,నాయకులకు అందుబాటులో ఉంటామన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు ఇక్కరెడ్డగూడ వెంకట్‌రెడ్డి, ప్రభా కర్‌రెడ్డి, చేవెళ్ల మండల పార్టీ అద్యక్షుడు దేవర పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రగతి నిలవాలంటే బిఆర్ఎస్ గెలవాలి

-కార్యకర్తల సమావేశంలో మంత్రి సబితారెడ్డి,మాజీ ఎమ్మెల్యే తీగల క్రిష్ణారెడ్డి

కందుకూరు మండలంలో జరిగిన బిఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో నాయకులు

కందుకూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజల ముందుంచి సగర్వంగా ఒట్లడిగే హక్కు బిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఉంటుందని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు జరుగబోయే ఎన్నికలలో మహేశ్వరం నియోజక వర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కందుకూరు మండల కేం ద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిం చి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నె జయందర్ అద్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్తా యి కార్యకర్తల సమావేశంలో మాజీ శాసన సభ్యు లు తీగల క్రిష్ణారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతు గత పాల కుల నిర్వాకంవలన ఎడారిగా మారిన తెలంగాణ ప్రాం తం కేసిఆర్ పోరాటాల వలన సాదించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు జలసిరులు వెల్లి విరు స్తున్నాయని అన్నపూర్ణగా తెలంగాణ నేడు దేశా నికే తలమానికంగామారిందన్నారు. తెలంగాణ రా ష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో అమలు జరుగుతున్న అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలుదేశానికి స్ఫూర్తి దా యకంగా నిలుస్తున్నాయని అయా రాష్ట్రాలు తెలం గాణ వైపు చూస్తున్నాయన్నారు.అనంతరం మా జీ శాసనసభ్యులు తీగల క్రిష్ణారెడ్డి మాట్లాడుతు ప్రత్యేక తెలంగాణ సాదనకై పోరాడిన కేసిఆర్ మరణం అంచుకు వెల్లారని అది తెలంగాణ ప్రజల పట్ల కేసిఆర్‌కు ఉన్న కమిట్‌మెంట్‌అని పోరాడి సా దించుకున్న తెలంగాణను అగ్రగామిగానిలిపి ప్రజ ల అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేసిన కేసిఆ ర్‌ను మళ్లి గెలిపించుకోవలసి అవసరం ప్రజలపైన ఉంటుందన్నారు. మళ్లీ కొత్త పథకాలను తీసుకు రానున్నారని తెలంగాణ ప్రజలకు కేసిఆర్ నాయ కత్వంలోని బిఆర్ఎస్ పాలనద్వారానే మేలు జరుగుతుందన్నారు. జరుగబోయే ఎన్నికలలో కారుగుర్తుకు ఒటువేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించా లని అధిశగా కార్యకర్తలు ఈ 40 రోజులు మెడ లో బిఆర్ఎస్ కండువా వేసుకుని సైనికులుగా పని చేయాని గెలిచిన తరువాతే కండువాను మెడ లోంచి తీయాలని ఆ కమిట్‌మెంట్‌తో పనిచేయాల ని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎఎంసి చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ క్రిష్ణరాంభూపాల్‌రెడ్డి,అంజయ్యగౌడ్, లక్ష్మి నర్సింహ్మారెడ్డి, చిర్రసాయిలు, మేఘనాద్‌రెడ్డి. ఇందిరదేవేందర్, జయమ్మరాజు, వరలక్ష్మి, లచ్చా నాయక్, రాజశేఖర్‌రెడ్డి, దేవీలాల్, వెంకటేష్, కార్తీక్, దీక్షిత్‌రెడ్డి,పెద్దరామయ్య, పున్న బిక్షపతి, మహేందర్‌రెడ్డి, మల్లేష్, శివమూర్తి తో పాటు అయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మాజీ ప్రజా ప్రతినిదులు నాయ కులు, కార్యకర్తలు అభి మానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

తాండూర్ కాంగ్రెస్ అభ్యర్థిగా బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూర్,అక్టోబర్ 27ప్రభాతవార్త
వికారాబాద్ జిల్లా తాండూర్ కాంగ్రేస్ అభ్యర్థిగా బుయ్యని మనోహర్‌రెడ్డిని కాంగ్రేస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది.శుక్రవారం కాంగ్రేస్ పార్టీ అదిష్టినం ప్రక టించిన రెండో జాబితాలో ఆయన పేరును అదిష్టానం ఖరారు చేసింది. గతకొం త కాలంగా తాండూర్ టికెట్‌పై ఆసక్తి నెలకొంది.కేఎల్ఆర్,మనోహర్‌రెడ్డిఇద్దరు పేర్లు అదిష్టినం దృష్టిలో ఉండగా తాండూర్ టికెట్‌ను మనోహర్‌రెడ్డికి కేటాయిం చడంతో కాంగ్రేస్ వర్గాలు హర్షం వ్యక్తం చేశారు.

వీడిన ఉత్కంఠ.. కాంగ్రెస్ పట్నం అభ్యర్థి ఖరారు

- ఇబ్రహింపట్నం కాంగ్రెస్ అభ్యర్థిగా మల్‌రెడ్డి రంగారెడ్డి
- మర్రి,దండెంకు మొండి చెయ్యి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త: ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం అభ్యర్థిని ఖరారు చేసింది. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్‌రెడ్డి రంగారెడ్డిని ప్రకటించిం ది.కాంగ్రెస్ ప్రకటించిన రెండవ జాబితా అభ్యర్థుల్లో ఇబ్రహీంపట్నం అభ్యర్థిగా మల్‌రెడ్డి రంగారెడ్డి పేరుండటంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలంత టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై గంపెడు ఆశలు పెట్టుకున్న మర్రి నిరంజన్ రెడ్డి, దండెం రాంరెడ్డికి ఆ పార్టీ అధిష్టానం మొండి చెయ్యి చూపింది.మర్రి నిరంజన్ రెడ్డి కోసం విశ్వ ప్రయత్నాలు చేసిన కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,దండెం రాంరెడ్డికి అండ గా ఉన్న ఉత్తమ్ ప్రయత్నాలు విఫలమయ్యాయి.నియోజకవర్గంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా పేరున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని డీ కొనే ప్రతిపక్ష అభ్యర్థి ఎవరని తేలిపోవడంతో ఎన్నికల్లో ఉత్కంఠ మొదలయ్యింది.కగా కాంగ్రెస్‌లో వర్గ పోరు తో ఎవరికి వారే యమునాతీరే అన్న చందంగా ఉంది.ఇక మల్‌రెడ్డి రంగారెడ్డికి అభ్యర్థిత్వం ఖరారు కావడంతో వర్గ పోరుకు అంతం పడుతుందా అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి.ఇ.పట్నం కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ పోటీ చేయడం అనవాయితీగా వస్తుంది.కాంగ్రెస్ నుండి అభ్యర్థిత్వంపై గంపెడు అశలు పెట్టుకు న్న మర్రి నిరంజన్ రెడ్డి,దండెం రాంరెడ్డిలు ఆ పార్టీ అధిష్టానాన్ని గౌరవించి అధిష్టానం ప్రకటించిన అభ్యర్థి గెలుపుకు పనిచేస్తార లేక రెబల్స్‌గా పోటీ చేస్తార అనే ప్రశ్నలు ఆ పార్టీ కార్యకర్తల్లో,నాయకుల్లో మొదలయ్యాయి.ఇప్పటికే ప్రచార రథాలు సిద్ధం చేసుకొని నియోజకవర్గంలో తీప్పారు.రెండవ జాబితాలో మల్‌రెడ్డి రంగారెడ్డికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఖరారు కావడంతో ఆయన వర్గీయులు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలి

- మహేశ్వరం అదనపు డిసిపి సత్యనారాయణ
- ఇబ్రహీంపట్నలో పోలీసుల కవాతు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని మహేశ్వరం అధనపు డిసిపి సత్యనారాయణ కోరారు.సాధారణ ఎన్నికల సందర్భంగా పోలీసు బలగా లు శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కవాతు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా, తహసీల్దార్ కార్యాలయం, పాత బస్టాప్,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం,మంచాల్ రోడ్డు మీదు గా కవాతు సాగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలు ఎలాంటి ఒల్లిళ్లకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించా రు.ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు,విద్వేశాలకు పోకూడదని ప్రజల పక్షాన మే మున్నామని ధైర్యసహాసాలు ఇవ్వడాకే ఈ కవాతు నిర్వహించామన్నారు. కార్య క్రమంలో ఇబ్రహీంపట్నం ఎసిపి కె.ఎస్ రావు,సిఐ గోవింద రెడ్డి,ఆదిభట్ల సిఐ రఘువీర్ రెడ్డి,అడ్మిన్ ఎస్ఐ మారయ్య,ఎస్ఐలు మైబెల్లి, రామకృష్ణ, కృ ష్ణారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ గురునాయుడు తదితరులున్నారు.

ఇబ్రహీంపట్నంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఖబర్దార్..రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో నీ ఆటలు సాగవు

కొడంగల్,అక్టోబర్ 27ప్రభాతవార్త
ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి ఖబర్దార్ ఒకపై కొడంగల్‌లో నీ అటలు సాగవని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి విమర్శించా రు.శుక్రవారం స్థానిక మంజునాథ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు టీపీసీసీ చీఫ్ రేవంత్‌పై ఘాటుగా విమర్శలు చేశారు.బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు సర్పంచ్‌లకు డబ్బు ప్రలోభాలతో కొనుగోలు చేయాలని కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు.కొడంగల్‌లో ఈ సారి కూడా ఓటమి తప్పదని గ్రహించిన రేవంత్‌రెడ్డి ఎన్ని జమ్మిక్కులతో మభ్యపెట్టాలని చేస్తున్న ప్రయత్నాలను తమ పార్టీ నాయకులు అడ్డుకొని పోలీసులకు పట్టించడం రేవంత్‌రెడ్డికి చెం పపెట్టన్నారు.కొడంగల్ ప్రజలు అమ్ముడుపోయే రకం కాదని,దమ్ముంటే ప్రజ ల్లోకి వెళ్లి గెలువాలని ఇలా దొంగదారిలో అడ్డదారుల్లో గ్రామాలు,తండాల్లో ప్రలోభాలతో ప్రయత్నిస్తే కొడంగల్ ప్రజలు తరమికొట్టడం ఖాయమన్నా రు.రేవంత్‌రెడ్డికి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్న ఆయన గతంలో 9 ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో రేవంత్‌రెడ్డి నియోజకవర్గానికి 9 సార్లు కూడా రాలేదని,గడిచిన 5 ఏళ్ళలో ఏ ఒక్క రోజు కూడా గ్రామాల ముఖం రేవం త్‌రెడ్డి చూసిన దాఖలాలు లేవన్నారు.కేవలం ఆర్టీఐ కింద సమాచారాన్ని సేకరిస్తు బ్లాక్‌మేయిల్ రాజకీయాలు చేస్తున్న రేవంత్‌రెడ్డి గురించి కొడంగల్ ప్రజలకు బాగా తెలుసన్నారు.ఎన్ని జిమ్మిక్కులు,పిట్ట కథలు చెప్పినా రేవం త్‌రెడ్డి కొడంగల్‌లో గెలిచే అవకాశం లేదన్నారు.గతంలో ఓటుకు నోటు కేసు లో అడ్డంగా దొరికిన రేవంత్ నేడు నోటుకు సీటును అమ్ముకుంటు కొడంగల్ లో ప్రలోభాలతో అడ్డదారిలో గెలువాలని ప్రయత్నిస్తున్నాడని ఆరోపించా రు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతులకు ఉచిత కరెంటు,పింఛన్‌లు, కళ్యా ణలక్ష్మీ,రైతుబంధు లాంటి పథకాలతో ఆదుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు.రేవంత్‌రెడ్డి అడ్డదారిలో ఎమ్మెల్యేగా గెలువాలని ప్రయత్నిస్తే ఇక్కడి ప్రజలు నిక వాతపెట్టడం ఖాయమన్నారు.మరోపక్క బెదిరింపు రాజకీయా లు చేయాలని చేస్తే సహించేది లేదని,సహనం పాటిస్తున్నాని ఒక్క నిమిషం తాను తలుచుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. రేవం త్‌రెడ్డి బెదిరింపులకు ఎవ్వరు భయపడాల్సిన అవసరం లేదని రేవంత్‌రెడ్డి అక్రమాలపై త్వరలోనే పూర్తి ఆధారాలతో సహ ఫిర్యాదు చేస్తామన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

-ప్రలోభాలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తే తరిమికొడతారు
-ఓటుకు నోటులో అడ్డంగా దొరకిన రేవంత్ జైలుకెళ్ళడం ఖాయం
-రేవంత్‌రెడ్డిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తా
-పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఘాటు విమర్శలు

ప్రలోభాలతో అడ్డంగా దొరకిన రేవంత్‌రెడ్డిని ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.అంతేగాక కాంగ్రెస్ అధిష్టానం కూడా రేవంత్‌రెడ్డిని కాం గ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశా రు.సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మధుసుదన్‌యాదవ్, దామో దర్‌రెడ్డి,బాలాసింగ్‌నాయక్,విష్ణువర్ధన్‌రెడ్డి,దేశ్యానాయక్,నర్సింహానాయక్,రవి నాయక్,నరేష్‌గౌడ్,సాయిలు,కోట్ల యాదగిరి,మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసా

- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- ఎంకెఆర్ ఫౌండేషన్ ఉచిత శిక్షణతో ఉద్యోగాలు సాధించిన 1068మంది నిరుద్యోగులు
- మరోసారి ఆశీర్వధించండి సేవకుడిగా ఉంటా

ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త: ప్రజల ఆశయాలకు అనుగూణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసానని మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ జిల్లా అధ్య క్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని దండుమైలారంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత మూడు పార్యా యాలుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా తనను అదరించారని మరోసారి తనను అదరించి గెలిపించాలని కోరారు.ఇబ్రహీంపట్నం కొంగర కలాన్‌లో ఏర్పాటు చేసిన ఫాక్స్‌కాన్ కంపెనీతో మచ్చే ఏడాది జూన్ కల్ల 15వేల నుండి 30వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని వివ రించారు.ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో రూ.37కోట్లతో 100పడకల ఏరియా అసుపత్రిని నిర్మిచనున్నట్లు చెప్పారు.ఇప్పటికే అందులో డయా లసిస్ కేంద్రం పచిచేస్తున్నట్లు వివరించారు.నియోజకవర్గంలోని 33ప్రధాన రోడ్లను పూర్తి చేసామని అదేవిదంగా 23 విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసుకొని లోవోల్టేజి సమస్యను తీర్చామన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్, మం త్రి కెటిఆర్ ఆశిస్సులతో అధిక నిధులు తీసుకవచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. 20ఏండ్ల అభివృద్ధిని ఏడు ఏండ్లల్లో చేసామన్నారు.అంతే కాకుండా నియోజకవర్గంలో అనేక కంపెనీలు తీసుక చ్చి స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు.ఎంకెఆర్ ఫౌండే షన్ ఉచిత శిక్షణా కార్యక్రమంతో 1068మంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మె న్ సత్తు వెంకటరమణారెడ్డి,బిఆర్ఎస్ యువనాయకులు మంచిరెడ్డి ప్రశాం త్ రెడ్డి,స్థానిక సర్పంచ్ రావనమోని మల్లీశ్వరిజంగయ్య,మూర్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య,పిఎసిఎస్ చైర్మెన్ వెంకట్ రెడ్డి,నాయకులు జెర్కోని రాజు తదితరులున్నారు.

తల్లిని చంపిన తనయుడు

- గొంతు నులిమి గోనెసంచిలో చుట్టి..
- అన్న నిలదీయటంతో వెలుగులోకి వచ్చిన విషయం

బషీరాబాద్,అక్టోబర్ 27,ప్రభాతవార్త: డబ్బులు ఇచ్చిన వారు ఇంటివద్దకు వచ్చి నిలదీయటానికి అమ్మే కారణమని భావించి,తల్లిని హతమార్చి ఆపై గోన సంచిలో చుట్టి చెరువులో పడేసిన సంఘ టన వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.బషీరాబాద్ ఎస్ఐ వేణుగో పాల్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కాశింపూర్ గ్రామానికి చెందిన కయ్య వెంకటేష్ గత మూడు నెలల నుండి హైదరాబాద్‌లో నివాసం ఉంటూ ఓ మేస్త్రి చేతి కింద కూలి పని చేస్తూ జీవనం గడుపుతున్నాడు.దసరా పండగ సందర్భంగా కాశింపూర్ గ్రామానికి వచ్చాడు.ఈ విషయం తెలుసుకున్న అప్పు దారులు వెంకటేష్ ఇంటివద్దకు వచ్చి నిలదీయటంతో స్థానికులు సర్దిచెప్పి వారి కి పంపించారు.దీనంతటికి తన తల్లి అంజమ్మనే కారణమని అదేరోజు తన తల్లి తో గొడవపడి ఆమెపై చేయి చేసుకో గా కిందపడిపోవటంతో గొంతు నులిమి చంపి,గోనె సంచిలో చుట్టి తన స్నేహితుని సహాయంతో గ్రామ సమీపంలోని చెరువులో పడేశాడు.మృతురాలి పెద్ద కుమారు డైన సతీష్ వద్దకు వస్తానన్న తల్లి రాకపోవటంతో వెంకటేష్‌ను తన పెద్దన్న కయ్య సతీష్ గట్టిగా నిలదీయటంతో హత్య చేసి చెరువులో పడేసినట్లు ఆయన పోలీసులకు తెలిపాడు.సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్‌లోకి వలసలు

- మంత్రి మల్లారెడ్డి -లాల్‌గడిమలక్‌పేట్‌లో పర్యటించిన వైనం
-బిఎస్‌పి నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు

లాల్‌గడిమలక్‌పేట్ గ్రామానికి చెందిన బిఎస్‌పి నాయకులు బిఆర్ఎస్‌లో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో చేరిన దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 27, ప్రభాతవార్త సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూ సి బిఎస్‌పి నుంచి బిఆర్ఎస్ పార్టీలు పలువురు నాయ కులు చేరారని రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడి మలక్‌పేట్‌లో రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పర్యటించారు. పలువురు బిఎస్‌పి నుంచి బిఆర్ఎస్ పార్టీలో మంత్రి మ ల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో లాల్‌గడిమలక్‌పేట్ గ్రామానికి చెందిన బిఎస్‌పి పార్టీ నాయకులు అహ్మద్ సయ్యద్, గౌస్, సయ్యద్ సత్తార్, సయ్యద్ దావుద్, సయ్యద్ యూసుఫ్, సయ్యద్ ఫయా జ్, అలీమ్, పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి మల్లారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అభివృద్ధి, సంక్షే మ పథకాలు చూసి పలు పార్టీల నుంచి బిఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రతి కుటుం బానికి సంక్షేమ పథకాలు అందినట్లు ఆయన వివరిం చారు. అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌ను మరో సారి గెలి పించాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం,సిఎం కెసిఆర్ హ్యాట్రిక్ సిఎం ఖాయమని అన్నారు. ఈ ఎన్ని కల్లో బిఆర్ఎస్‌ను గెలిపించటానికి పార్టీ నాయకులు కృషి చేయాలని మల్లారెడ్డి కోరారు. ఆ తరువాత లాల్‌గ డిమలక్‌పేట్‌కు చెందిన ముస్లిం సోదరులను మంత్రి మల్లారెడ్డి కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నా రు. గ్రామ సర్పంచు సి.వనజశ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుని ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. పార్టీ నాయకులు, యువకులు, ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ ను గెలిపించటానికి కష్టపడి పనిచేయాలని మంత్రి మ ల్లారెడ్డి వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్‌ఎంపిపి సుజాత, సర్పంచు సి,వనజశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఎ.ఇందిరరాజిరెడ్డి, జడ్పీకోఆప్షన్ జహీర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వి.సుదర్శన్, ప్రధా న కార్యదర్శి సతీష్‌రెడ్డి, నాయకులు,పలువురు కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో ప్రలోభాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

-ప్రజలు,ప్రజాప్రతినిధులను ప్రలోభపెడితే సహించేది లేదు : మంత్రి మహేందర్‌రెడ్డి

కొడంగల్,అక్టోబర్ 27ప్రభాతవార్త కొడంగల్‌లో ప్రలోభాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గను లు,భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన కొడంగల్‌లో విలేకరులతో మాట్లాడుతు ప్రజలను,ప్రజా ప్రతినిధులను ప్రలోభ పెడి తే..భయభ్రాంతులకు గురి చేస్తే ఖబర్దార్ అంటూ కాంగ్రే స్ నాయకులను హెచ్చరించారు.ఎన్నికలు డబ్బుతో కొనా లని వచ్చే కాంగ్రేస్ నేతలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.ఓటమి భయంతోనే ప్రలోభాలకు గురి చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రేస్ పార్టీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. అభివృద్ధి కావాలా,డబ్బు కావాలా అని ప్రజా ప్రతినిధు లు,ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు.వచ్చే ది బీఆర్ ఎస్ ప్రభుత్వమే సీఎంగా కేసీఆర్,ఎమ్మెల్యేగా పట్నం నరేందర్‌రెడ్డి మరోమారు గెలుపు తథ్యమని జోస్యం చెప్పారు.కొడంగల్ ఎప్పుడు లేని అభివృద్ధి,సంక్షేమ కార్య క్రమాలను గత 9 ఏళ్ళలో నిర్వహించామని,మేనిఫెస్టోలో ఉన్న రైతుబంధు,ప్రతి కుటుంబానికి భీమా సదుపాయం లాంటివి దేశంలో ఎక్కడా లేవన్నారు.నా య్యంగా ఎన్నిక ల్లో పోటీ చేసి గెలువాలి తప్ప ప్రజలకు ప్రలోభపెట్టి గెలువాలని ప్రయత్నిస్తే ప్రజలు తరిమికొట్టడం ఖాయమ న్నారు.బీఆర్ఎస్ సర్పంచ్‌లకు డబ్బులను ఎరచూపి తేరా పట్టబడి..దొంగ మరొకరిని దొంగ అన్నట్లు మా పార్టీ నేతలపై ఆర

విద్యార్థులకు అల్పాహారం కార్యక్రమం ప్రారంభం

-ప్రధానోపాధ్యాయులు హరిలాల్

విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు హరిలాల్

బొంరాస్‌పేట్,అక్టోబర్27,ప్రభాతవార్త ః
తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహార కార్యక్రమంను ప్రారంభించడం జరిగిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్‌పేట్ మండల ప్రధానోపాధ్యాయులు హరిలాల్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఉదయం టిఫిన్,భోజనం చేయకుండా విద్యార్థులు పాఠశాలకు రావడం జరుగుతుందని వారి కోసం ప్రభుత్వం ఉదయం సమయంలో అల్పాహారం పథకంను ప్రారంభించడం జరిందని ఈ ఆవకాశంను విద్యార్థులు ఉపయోగించుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిఆర్‌పి సోమ్లనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో కాంగ్రెస్‌దే విజయం

సమావేశంలో మాట్లాడుతున్న వజ్రేష్ యాదవ్

మేడ్చల్, అక్టోబర్ 27. ప్రభాతవార్త ః
కాంగ్రెస్ పార్టీ మేడ్చల్‌లో అత్యధిక మెజార్టితో గెలుపొంది విజయం సాధిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని మేడ్చల్ పట్టణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకంతో ఉన్నారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్‌లో తమ పార్టీ గెలువబోతున్నదని అన్నారు. పేద ప్రజల కోసం పని చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రనని అన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తమ గెలుపును ఆపలేరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారికి నాయకులు కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు సాయిపేట శ్రీనివాస్ యాదవ్, చాప రాజు, నాయకులు రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరావు, పోచయ్య, రాఘవేందర్‌గౌడ్, ఈశ్వర్, భూషణం, యాదగిరి పాల్గొన్నారు.

శ్రీరంగవరంలో గ్యార్వీ పండుగ వేడుకల్లో మంత్రి మల్లారెడ్డి



శ్రీరంగవరంలో నిర్వహించిన గ్యార్వీ పండుగలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, అక్టోబర్ 27. ప్రభాతవార్త ః మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో ముస్లిం సోదరులు నిర్వయించిన గ్యార్వీ పండుగ వేడుకల్లో కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిని పలువురు ముస్లిం సోదరులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, సర్పంచ్‌లు విజయనందరెడ్డి, శ్యామల ప్రభాకర్‌రెడ్డి, కవిత జీవన్, నాయకులు రాజమల్లారెడ్డి, సురేష్‌రెడ్డి, సత్యనారాయణ, యూనుస్‌పాష, శివలక్ష్మీ, రమాదేవి, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు...



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న హాజిపల్లి గ్రామ నాయకులు.

షాద్‌నగర్, అక్టోంబర్ 27, (ప్రభాతవార్త) :
షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీలోకి వలసలు కొనసాగుతునే ఉన్నాయి. గత 15 రోజులుగా నిత్యం వందలాది మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. అందులో భాగంగానే శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని హాజీపల్లి గ్రామం నుంచి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామప్ప, ఉపాధ్యక్షుడు కె.నవీన్, వర్కింగ్ ప్రసిడెంట్ వెంకటేష్ తదితరుల ఆధ్వర్యంలో సుమారు 30 మంది ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని, అందరం కలిసి కట్టుగా పనిచేస్తేనే నియోజకవర్గంలో పార్టీ గెలుపు సాధ్యమవుతుందని ఆయన వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంజయ్యయాదవ్ విజయానికి కృషి చేయండి

- వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్

కొందుర్గు, అక్టోంబర్ 27, (ప్రభాతవార్త) : బారస అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ కోరారు. శుక్రవారం స్థానిక దళిత వాడకు చెందిన సుమారు 50 మంది వివిధ పార్టీలకు చెందిన వారు రాజేష్ పటేల్ సమక్షంలో పార్టీలో చేరగా వారందరికీ కండువాలుకప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గ్రామాభివృద్ధికి ఎన్నో నిధులు కేటాయించారని గుర్తు చేశారు. ఓటర్లకు అభివృద్ధి పనులను వివరించి అంజన్నను అధిక మెజార్టితో గెలిపించుటకు అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామగళ్ల సుందర్, ఆకుల మాణయ్య, పవన్‌కుమార్, జగదీశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో పార్టీలో చేరుతున్న దళిల వాడ ప్రజలు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం ఖాయం

-మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి
-పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలి
-పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్
-శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం

తూంకుంటలో జరిగిన శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి,పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, రాపోలు రాములు, వలువురు నాయకుల దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 27, ప్రభాతవార్త
ఇక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం ఖాయమని,ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని పంక్షన్‌హాల్‌లో శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం జరిగింది. దీనిలో ఆయనతో పాటు టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్,రాపోలు రాములు, మేడ్చల్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డిలు, పలువురు ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రావటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎమ్మెల్యే ఎన్నికల్లో మేడ్చల్‌లోనూ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలను చూసి ఎఐసిసి అగ్రనేత సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిందన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 35రోజుల పాటు పార్టీ నాయకులు కష్టపడి పనిచేయాలన్నారు. మంత్రి మల్లారెడ్డిపై తీరుపై ఆయన పలు విమర్శలు చేశారు. బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలని సుధీర్‌రెడ్డి సూచించారు. టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సంపాదనకు తప్ప సమస్యలు పరిష్కరించలేదని విమర్శించారు. ధరణి పేరుతో భూములను పెంచుకున్నారని ఆయన ఆరోపించారు. విద్య,వైద్యంను వ్యాపారం చేశారని ఆయన విమర్శించారు. ప్రజాప్రతినిధులను మభ్యపెడుతున్నారని, కుటుంబ పాలన సాగిస్తున్నారని ఆయన విమర్శించారు. మేడ్చల్‌లో కాంగ్రెస్ పార్టీని గెలిపించటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడాలని వజ్రేశ్‌యాదవ్ సూచించారు. రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అంత ఐక్యంగ ఉండి కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మరో నెల రోజుల పాటు కష్టపడి పనిచేయాలని,కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. మేడ్చల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలని, పార్టీ ఎమ్మెల్యేను గెలిపించాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును, ఆగడాలను ప్రజల్లోకి తీసుకవెళ్లాలని ఆయన సూచించాఉ. ఈ సమావేశంలో రాష్ట్ర దళితసంఘాల నాయకులు రాపోలు రాములు, మేడ్చల్ నియోజకవర్గ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, కౌన్సిల ర్ భర్త ఆర్.భరత్‌సింగ్, కాంగ్రెస్ నాయకులు పి.బాలేశ్, ఇర్రి రవీందర్‌రెడ్డి, సరిత, ఎం.మహేందర్‌యాదవ్, జి.మహేందర్‌రెడ్డి, షఫీయుద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి,పి.బాలనర్సింహ్మ,యు.వెంకటేశ, తదితరులు పాల్గొన్నారు. జగ్గంగూడ మాజీ సర్పంచు జె.శశికళశ్రీనివాస్ బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగ అనంతారం,కొల్తూర్, మరి కొన్ని గ్రామాల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం : మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

వీర్లపల్లి శంకర్‌ను గెలిపించాలంటూ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ప్రచారం.

షాద్‌నగర్, అక్టోంబర్ 27, (ప్రభాతవార్త) :
వచ్చే ఎన్నికల్లో షాద్‌నగర్‌పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలుపు తథ్యమని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫరూఖ్‌నగర్ మండలంలోని మధురాపూర్, షాద్‌నగర్ పట్టణం తదితర గ్రామాల్లో ప్రచారాలను జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ప్రతి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. అడుగడుగున ఆయన ప్రజలు బ్రహ్మరథం పట్టి స్వాగతం పలికారు. వీర్లపల్లి శంకర్‌కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, కేశంపేట జడ్పీటీసీ తాండ్రవిశాలశ్రవణ్‌రెడ్డిలు, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ గెలుపు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా మధురాపూర్, పాపిరెడ్డిగూడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ... గడిచిన పదేళ్లలో నియంత పాలనలో ప్రజలు తీవ్రంగా మోసపోయారాని, ఇప్పుడు మళ్లీ ఎన్నికలు వచ్చాయని ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ నియంత పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు సరిగ్గా నేరవేర్చలేకపోయిందని ఆయన మండి పడ్డారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలేదని, దళితులకు మూడు ఎకరాల పొలం లేదని, ఇంటికో ఉద్యోగం ఎక్కడ పోయిందని, ఎరువుల సబ్సిడీ, విత్తనాల సబ్సిడీలు ఎత్తివేసి రైతులను మోసం చేసిందని ఆయన తీవ్రస్థాయిలో విర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మధురాపురంలో సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా పాపిరెడ్డిగూలో జడ్పీటీసీ తాండ్రవిశాల శ్రవణ్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... కేసీఆర్ కుటుంబ పాలనను తరిమి కొట్టాలన్న, పెత్తందారుల దౌర్జన్యాలు అక్రమాలను పారద్రోలాలన్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆయన అన్నారు. షాద్‌నగర్ గడ్డ మళ్లీ కాంగ్రెస్ ఎగిరే సమయం ఆసన్నమైందని, పూర్వవైభవం రాబోతుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. నాడు తెలంగాణ ప్రజలు చూడలేకనే సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఆయా ప్రచారా కార్యక్రమాల్లో ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్యయాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మలిదశ ఉద్యమ కారులను గుర్తించాలి

-మాజీ ఎంపిపి సీతరాములుగౌడ్

శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట వద్ద సమావేశమైన తెలంగాణ ఉద్యమకారులు,పాల్గొన్న మాజీ ఎంపిపి పల్లె సీతరాములుగౌడ్,పలువురి దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 27, ప్రభాతవార్త
శామీర్‌పేట ఉమ్మడి మండలానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా పోతుందని, బిఆర్ఎస్ పార్టీలో ఉన్నా సమావేశాలకు సంబంధించి కనీసం సమాచారం కూడ ఇవ్వటం లేదని శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి పల్లె సీతరాములుగౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం శామీర్‌పేట పెద్ద చెరువు కట్ట మైసమ్మ ఆలయం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీలో గుర్తింపు లేకుండా పోతుందని ఆందోళనతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగ పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కారుడు,మాజీ ఎంపిపి పల్లె సీతరాములుగౌడ్ మాట్లాడుతూ గతంలో తెలంగాణ ఉద్యమ కారులకు గుర్తింపు ఉండేదని, పార్టీకి సంబంధించిన పూర్తి సమాచారం ఉండేదని, ప్రస్తుతం తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా పోయిందని అన్నారు. తాము అందరం బిఆర్ఎస్ పార్టీలో ఉన్నా తమకు పార్టీ సమావేశాలకు సంబంధించి సమాచారం ఇవ్వటం లేదన్నారు. 2001నుంచి పార్టీలో ఉన్న ఉద్యమకారుల కన్నా కొత్తగ పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత గుర్తింపు ఇస్తున్నారని, కనీసం తెలంగాణ ఉద్యమకారులు తొలినుంచి ఉన్నారని గుర్తింపును ఇవ్వాలన్న ఆలోచన రావటం లేదని అన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే,మంత్రి మల్లారెడ్డి ఇకనైనా తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపును ఇవ్వాలని,పార్టీకి సంబంధించి సమాచారం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారులు అభిప్రాయం వ్యక్తం చేయటం జరుగుతుందన్నారు. దీనిలో సుమారు 50మంది వరకు తెలంగాణ ఉద్యమకారులు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు వార్డు మాజీ సభ్యుడు సుధాకర్‌రావు రాజీనామా

-పలువురు అధికారపార్టీకి గుడ్‌బై..కాంగ్రెస్‌లో చేరికకు సిద్ధం

ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో రాజీనామా పత్రాలు చూపుతున్న సుధాకర్‌రావు తదితరులు

ఘట్‌కేసర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మాజీ వార్డుసభ్యులు మీసాల సుధాకర్‌రావుతో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్‌పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో తమ రాజీనామా పత్రాలను ప్రదర్శించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీలో తమకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, పార్టీ కోసం పనిచేసినా గుర్తింపు లభించడం లేదని వారు వాపోయారు. ఘట్‌కేసర్ మాజీ వార్డుసభ్యులు మీసాల సుధాకర్‌రావుతో పాటు మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ కార్యదర్శి తన్నీరు హరీష్, గంగపుత్ర సంఘం నాయకులు సొల్లా ప్రసాద్‌లు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. టి.ఆనంద్, కె.సురేశ్, కె.హరికృష్ణ, టి.సత్యనారాయణ, ఎం.మహేందర్‌రెడ్డి, టి.వేణుగోపాల్, కె.నర్సింహ్మారావు, జి.జహంగీర్, కె.సాంబయ్య, కె.మస్తాన్‌రావు, టి.వీరరాఘవులు, కె.శ్రీను, టి.వెంకట్‌రావు, టి.ప్రసాద్, టి.రాంబాబు తదితరులు అధికారపార్టీకి గుడ్‌బై చెప్పారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరనున్నట్లు సుధాకర్‌రావు తెలిపారు.

ఘనంగా మాలమహానాడు ఆవిర్భావ దినోత్సవం

చేర్యాల,అక్టోబర్ 27, ప్రభాతవార్త : మాల మహానాడు పట్టణ అధ్యక్షులు పుట్టరాజు ఆధ్వర్యంలో జాతీయ మాల మహానాడు 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ స్థానిక అంగడి బజార్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ దళితుల హక్కుల పోరాడుతున్న ఏకైక సంఘం మాల మహానాడు అని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. కార్య క్రమంలో బుట్టి ఆగమల్లు, పుట్టయాదయ్య, మేడిపల్లి నర్సింహ, కమలాపురం కిష్టయ్య, చింతల విజయ్‌కుమార్, గుస్క వాసంతి, చంద శ్రీకాంత్, పాకనాటి భాస్కర్, గుస్క గోవర్ధన్, పుట్ట ఐలయ్య, వలిమే సావిత్రి, అన మల్ల యాదమ్మ, కాటం సత్తయ్య, బుట్టి శ్రీనివాస్, గుస్క మనోజ్. అనిల్ పాల్గొన్నారు.

స్థానికున్ని మీ వెంటే ఉంటా...ఆశీర్వదించండి

మండలంలో ఇంటింటా కొమ్మూరి ప్రచారం

మద్దూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త : స్థానికేతరులు వచ్చి ఈ ప్రాంతంలో కబ్జాలు, అవినీతికి పాల్పడుతున్నారని వారిని ఎవరు నమ్మెద్దని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మద్దూరు మండలంలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ తీసు కొచ్చిన ఆరు గ్యారంటీలను ఇంటింట ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌తోనే పల్లెలు, పట్టణాలు బాగుపడుతాయన్నారు. స్థానికున్ని మీవెంటే ఉండి మీ కోసం పని చేస్తా, ప్రతి ఒక్కరు ఆదరించి ఆశీర్వదించాలన్నారు. ప్రచారంలో మద్దూరు జెడ్పీటీసి గిరికొండల్‌రెడ్డి, మద్దూరు మండల సొసైటీ మాజీ చైర్మన్ కామెడి రమేష్‌రెడ్డి, నాయకులు రాగుల శ్రీనివాస్‌రెడ్డి,కామిడి రమణా రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్కూర్ కమలాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారం బాబు, రైతు సంఘం మండల అధ్యక్షులు పద్మారెడ్డి, మాజీ సర్పంచ్ రామడుగు బాలరాజు, కర్రె రామచంద్రం, జీడికంటి సురేష్, మాజీ సర్పంచ్ మేక మల్లేశం, శివయ్యగౌడ్, బెక్కల్ సర్పంచ్ బాలరాజు, మండల నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, కామెడి జీవన్‌రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిఎం అల్పాహార పథకాన్ని అన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేయాలి

చేర్యాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఏర్పాటుచేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుల్లని వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఉదయం పూట ఏర్పాటు చేసిన అల్పాహారం పథకం కొన్ని పాఠశాల లకు అందించి రాష్ట్రం అంతటా అందిస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. విద్యార్థుల ఆహారంపై విడతలవారీగా ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరి హరికృష్ణ, మనోహర్, అఖిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సరికొత్త సీజన్‌తో ముందుకు రానుంది

శామిర్‌పేట అక్టోబర్27,ప్రభాతవార్త : ప్రేక్షకులు అత్యంత ఆసిక్తితో వేచి చూస్తున్న మార్వెల్ స్టూడియోస్‌లోకి రెండవ సీజన్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రత్యేకంగా తెలుగుతో పాటు పలు భాషల్లో ప్రతివారం కొత్త ఎపిసోడ్‌లతో అందుబాటులోకి వచ్చింది.గాడ్ ఆఫ్ మిస్చీఫ్‌తో వీక్షకులతో మరపురాని ప్రయాణాన్ని చేయించిన మార్వెల్ స్టూడియోస్‌లోకి సరికొత్త సీజన్‌ను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రసారం చేస్తున్నట్లు వెల్లడించింది.

బీఆర్ఎస్‌పై నమ్మకంతోనే పార్టీలో చేరికలు

మేడ్చల్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, అక్టోబర్ 27. ప్రభాతవార్త ః బీఆర్ఎస్ వస్తేనె తమ జీవితాలు బాగుపడుతాయనె నమ్మకంతో ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీలోని 18వ వార్డుకు చెందిన సాయిరాం, రాము, శ్రీధర్, బుచ్చమ్మ, వినయ్, సాయిలతో పాటు 100 మంది యువకులు, మహిళలు మంత్రి సమక్ష్యంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన పథకాలు తమకు ఇకముం దు కూడ అందాలంటే బీఆర్ఎస్ పార్టీ మరో మారు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి రోజు బీఆర్ఎస్‌లో చేరికలు కొనసాగుతున్నాయని, వచ్చే ఎన్నికల్లో బారీ మెజార్టితో తాను గెలుపొంది విజయడంకా మోగిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మహిళలు, వృద్దులతో మాట్లాడి, ఓ వృద్దురాలిని ఒడిలో కూర్చుండబెట్టుకుని హల్‌చల్ చేసి ప్రత్యేక ఆకర్శనగా నిలిచారు, ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవేందర్‌గౌడ్, విజయ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి వలసలు

పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరినాథ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి

కొత్తూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :
కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పేదలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు గుంగళ్ల హరినాథ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శేఖర్‌రెడ్డి తెలిపారు. కొత్తూర్ మండల పరిధిలోని కొడిచెర్

కాంగ్రెస్ పార్టీలో చేరిన మడికట్టు గ్రామస్తులు

-బిజెపి,బిఆర్ఎస్‌కు చేందిన 150 మంది కాంగ్రెస్ తీర్థం

మడికట్టు గ్రామస్తులకు కాంగ్రేస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చేవెళ్ల కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన బీంభరత్

చేవెళ్ళ, అక్టోంబర్ 27, ప్రభాతవార్త

చేవెళ్ల మండలం మడికట్టు గ్రామానికి చేందిన పలువురు కాంగ్రేస్ పార్టీలో చేరారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రేస్ పార్టీ ఏమ్మేల్యే అభ్యర్థి పామేన బీంభరత్ కాంగ్రేస్ కండువాను కప్పి అహ్వానించారు. మడికట్టు గ్రామానికి చేందిన వివిధ పార్టీ నాయకులు సుమారు 150 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్ యాదవ్, వేమా రెడ్డి, బాలయ్య, జంగయ్య, అంతయ్య, శివక్రిష్ణా, పెంటయ్య, యాదయ్య, ప్రకాష్,గణేష్, అశోక్, గోవర్ధన్, ఇంద్రారెడ్డి, నగేష్, కిష్టయ్య, జగన్, యాదయ్య, పెంటయ్య, భూపాల్, శ్రీధర్, శంకరయ్య, ఈశ్వర్, పోచయ్య, జంగయ్య, బాలక్రిష్ణా, బాలయ్య, నవీన్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికల హోరు

-కాంగ్రెస్ స్వంత గూటికి చేరిన జింకల జంగయ్య

-సుడి గాలిలా చుట్టెస్తున్న ప్రచారాల పోరు

వీర్లపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జింకల జంగయ్య,తదితరులు

నందిగామ అక్టోబర్27,ప్రభాతవార్త :

నందిగామ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. రంగాపూర్ ,సల్వేంద్రిగూడ,అప్పరెడ్డిగూడ గ్రామాల నుండి సుమారు 80మందికి పైగా యువకులు,మహిళలు శుక్రవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ సమక్షంలో పార్టీ కండువా వేసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు.రంగాపూర్ గ్రామానికి చెందిన ఉమ్మడి మండలాల మాజీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జింకల జంగయ్య యాదవ్ స్వతగూటికి చేరారు.మండలంలో రాజకీయంగా మంచి పలుకుబడి ఉన్న జింకల నిన్నటి వరకు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగారు.తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. ఈయనతో పాటు సుమారు 30మంది యువకులు పార్టీలో చేరినట్లు తెలిపారు.అప్పరెడ్డి గూడ గ్రామంలో సుమారు 50మందికి పైగా మహిళలు,యవకులు వీర్లపల్లి సమక్షంలో పార్టీలో చేరి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.భారీ చెరికలతో కాంగ్రెస్‌లో నూతనోత్సాహం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమార్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగర్సింలు,ఆకుల జ్ఞానేశ్వర్ ,జింకల నాగేందర్,నవాబ్ పేట రవీంద ర్ గౌడ్,మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,డైరెక్టర్ రూప్ సింగ్ ,అప్పరెడ్డిగూడ ప్రభాకర్,చందు,మల్లేష్,చెగూరు యాదయ్య గౌడ్,కావలి శ్రీకాంత్,నీరటి ఆనంద్,రాంగోపాల్,సురేష్,ఘనపురం రమేష్, శ్రీను,రాజు,శివ,లింగన్నగారిమిట్టు,బండి కృష్ణయ్య,తదితరులున్నారు.

గడపగడపకు గులాభీ జెండా కార్యక్రమం

తలకొండపల్లి అక్టోబర్27,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో గడపగడపకు గులాభీ జెండా కార్యక్రమం శుక్రవారం చేపట్టారు.కెసిఆర్ ప్రభుత్వ సంక్షేమం అందాలంటే కెసిఆర్‌ను గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పద్మ నరసింహ,మాజీ ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కో ఆప్షన్ సభ్యులు మూజుబుర్ రెహమాన్ ,ఉప సర్పంచ్ సుధాకర్,సింగిల్ విండో డైరెక్టర్ రఘువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్‌లు గంజీ శ్రీనివాస్, రాములు,బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగయ్య గౌడ్, నాయకులు మల్లేష్,శేఖర్ యాదవ్,బక్కి వెంకటేష్,శ్యాంసుందర్ రెడ్డి,జహంగీర్, తదితరులు హాజరై కారు గుర్తుకు ఓట్లు వేయాలన్నారు

రానున్నది ఇందిరమ్మ రాజ్యమే

-డీసీసీబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన రుక్మాపూర్ బిఆర్ఎస్ కార్యకర్తలు

పెద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:

సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని, రానున్నది ఇందిరమ్మ రాజ్యమేనని డీసీసీబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ సొసైటి డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి అధ్వర్యంలో శుక్రవారం పెద్దేముల్ మండలంలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు ఎస్.సురేందర్, ఎస్.శ్రీనివాస్, బి.సత్యనారాయణ, పెద్ద రాచయ్య, టి.వెంకటయ్య, ఎస్,వెంకటయ్య, సి,చంద్రప్ప, టి.శేఖర్, పెద్ద కుర్వ శ్రీనివాస్, కె.రాజు, బి,వెంకటేష్,ఎస్,నారాయణ తదితరులు డీసీసీబి చైర్మెన్ మనోహర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ఎంతో కృషిచేసిందని అన్నారు. కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్ళాయని అన్నారు. ప్రస్తుత ఎన్నికల మెనిపెస్టోలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను చూసే పార్టీలోకి వలసలు ప్రారంభమయ్యాయని అన్నారు. మునుముందు మరిన్ని వలసలు వచ్చెందుకు ఆయా పార్టీల కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్,మండలపార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, జి,క్రిష్ణరెడ్డి,యువనాయకుడు రుద్రారం మహీపాల్‌రెడ్డి, మైపూస్, టి,చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

కారు టైరు పేలి వ్యక్తి మృతి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త: కారు టైరు పేలి వ్యక్తి మృతి చెందిన సంఘటన అదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్‌రోడ్డు ఎగ్జిట్-12వద్ద చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం...మండల మురళికృష్ణ ప్రసాద్ రావు (51) టిసిఎస్‌లో ఉద్యోగం చేస్తున్నాడు.తన కుటుంబంతో కలిసి వైజాగ్ నుండి చందానగర్‌కు ఐ-10 కారులో ఔటర్ రింగ్‌రోడ్డు ఎగ్జిట్-12వద్దకు చేరుకో గానే కారు టైర్ పేలి మండల మురళికృష్ణ ప్రసాద్ రావు అక్కడి కక్కడే మృతి చెందాడు.కారులో ఉన్న కుటుంబ సభ్యులకు స్వల్పగాయాల య్యాయి.మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.కేసుదర్యాప్తులో ఉంది.

బిఆర్ఎస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం

-సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయండి

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపు

దేవునిఎర్రవల్లి గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ళ, అక్టోంబర్ 27, ప్రభాతవార్త

బిఆఆర్ఎస్‌ను గెలిపిస్తేనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యపడుతుందని, సిఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలను చూసి ఓటు వేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం చేవెళ్ల మండలం ఊరెళ్ల, మొండివాగు, దేవునిఎర్రవల్లి గ్రామాలల్లో ఎన్నికల ప్రచారంను నిర్వహించారు.ఈ సందర్భంగా అయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు చాలా లబ్దిచెకురిందన్నారు. గతంలోని నాయకులు మాయా మాటలు చేప్పి అధికారంలోకి వచ్చి ఏలాంటి అభివృద్ధి చేయలేదన్నారు.ఎన్నికల ముందు మాత్రమే ప్రజల మందుకు వచ్చి అమలు కాని హమిలు చేస్తున్న మోసగాళ్లను ప్రజలు నమ్మకుడదన్నారు.తెలంగాణ ఏర్పాటు తరువాత ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకం అమలు చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజలందరూ సిఎం కెసిఆర్‌కు బ్రహ్మపథం పడుతున్నారన్నారు. దళితుల అభ్యున్నతికి దళిత బందు పథకంను తీసుకువచ్చి దళితులు అర్థికంగా నిలదోక్కుకునేందుకు ప్రభుత్వం చేయూతనందించిందన్నారు. దళితల బందును ప్రతి ఒక్కరికి అందిస్తామని, ఇందులో చింతించాల్సిన అవసరం లేదన్నారు.ఇళ్లులేని నిరుపేదలకు గృహలక్ష్మీ, పథకం ద్వారా ఇళ్లు కట్టించడం జరుగుతుందన్నారు.ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్న నాయకులను తరిమికోట్టాలన్నారు. రైతులను నిరంతరం విద్యుత్,మంచినీరును అందించిన ఘనత సిఎం కెసిఆర్‌కు మాత్రమే దక్కిందన్నారు. 50 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎం అభివృద్ధి చేసిందన్నారు.కాంగ్రెస్,బిజెపిలను తరిమి కోట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, వైస్ ఎంపిపి శివప్రసాద్, సర్పంచులు మాణిక్యరెడ్డి, జాంగీర్, మండల పార్టీ అద్యక్షుడు ప్రభాకర్, మాజీ ఎంపిపి బాల్‌రాజ్, సీనియర్ నాయకులు సామరంగారెడ్డి, మాసన్నగారి మాణిక్యరెడ్డి, విఠల్‌రెడ్డి, మాణిక్యం, సామలయ్య,కుంచం శివకుమార్, జూకన్నగారి జైపాల్‌రెడ్డి,ఎన్ను జంగారెడ్డి,మర్పల్లి సాయిరెడ్డి,దండు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కెసిఆర్‌దే

-జడ్పీటిసి దశరథ్ నాయక్

బూత్ కమిటీల నియామక పత్రాలు అందజేస్తున్న జడ్పీటిసి దశరథ్‌నాయక్

కడ్తాల్,అక్టోబరు 27 ప్రభాతవార్త :

కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి, గ్రామ పంచాయతీల 163వ బూత్ కమిటి 164వ బూత్ కమిటీలను కడ్తాల్ మండల జడ్పీటిసి సమక్షంలో మైసిగండి గ్రామ సర్పంచ్ తులసిరాం ఆధ్వర్యంలో కమిటిని ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా కమిటీలో ఎన్నికైన వారికి నియామక పత్రాన్ని జడ్పీటిసి స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని జడ్పీటిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మన ప్రభుత్వం సబ్బండ వర్గాలకు న్యాయం చేసే విధంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందని అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతిపక్ష కుట్రలను తిప్పికొట్టే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని ప్రతి ఇంటికి మన సంక్షేమ పథకం చేరిందని ప్రతి ఓటరును కలిసి చెప్పాలని మాట్లాడడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్ల పాలనలో తెలంగాణ ఎంతో వెనకబడిపోయిందని కెసిఆర్ వచ్చిన తర్వాత తొమ్మిది సంవత్సరాల్లోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాడు. మళ్లీ కెసిఆర్ ప్రభుత్వాన్ని తీసుకురావడానికి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, ఎంపిటిసి లచ్చిరామ్‌నాయక్, మండల రైతు కో ఆర్డినేటర్ జోగువీరయ్య, మాజీ ఎంపిపి హర్యానాయక్, మాజీ ఎంపిటిసి సక్రి, కడ్తాల్ గ్రామ రైతు కో ఆర్డినేటర్ మంగల్‌పల్లి నరసింహ, ఉపసర్పంచ్‌లు రాజారామ్, రమణ, మైసిగండి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మూడవత్ రవి, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు రాజేష్‌గౌడ్, రామావత్ పత్యానాయక్, జె. శంకర్, గ్రామ సీనియర్ నాయకులు రామవత్ పంత్యా, సబావత్ సొమ్ల, చిన్నవత్ శంకర్, కొర్ర మూర, బి. గోపాల్, రామస్వామిగౌడ్, శ్రీరాములుగౌడ్, అమ్రునాయక్, శంకర్, లక్ష్మినారాయణగౌడ్, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే మూడు గంటలే : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, అక్టోంబర్ 27, (ప్రభాతవార్త) :

60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం అభివృద్ధి చేయలేకపోయిందని, నేడు మళ్లీ అవకాశం అంటూ వస్తున్నారని ఈ సారి వారి నమ్మితే మూడు గంటలే కారెంటే వస్తుందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తనదైన శైలిలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు వస్తే... కాంగ్రెస్ వస్తే మళ్లీ మన బతుకులు ఆగమై పోతాయని 3 గంటల కరెంటే ఇస్తారని ఆయన ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ బూర్గుల, చింతగూడ, తుమ్మలపల్లి, తదితర గ్రామాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమైఖ్య ఆంధ్రలో కాంగ్రెస్ పాలనలో నిత్యం కరెంటు తిప్పలుతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కేసీఆర్ మొక్కవోని పట్టుదల, కష్టం, శ్రమతో నేడు 24 గంటల విద్యుత్ అందుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు ప్రవేశపెడితే చిరస్థాయిగా ప్రజలకు అందుతాయని ఆయన అన్నారు. కేవలం రాజకీయ లబ్ధికోసం, ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. గడప గడపకు బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పథకాలు అందేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని, మళ్లీ అధికారంలోకి వచ్చే మరిన్ని పథకాలు అందుతాయని ఆయన అన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేటా మునిగినట్లే అవుతుందని ఆయన ప్రజలకు వివరించారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమాక్షంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఊరు గులాభిమాయం మారింది. ఈ ప్రచారాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు.

బిజెపి ప్రచార రథాలు సిద్ధం..ఇక సమరమే : అందెబాబయ్య

- కార్యకర్తలను ఉత్సహపరిచేందుకే ముందుగా ప్రచారం

ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న అందెబాబయ్య, తదితరులు.

షాద్‌నగర్, అక్టోంబర్ 27, (ప్రభాతవార్త) : బీజేపీ అధిష్టానం కొన్ని అనివార్యకారణాల వల్ల షాద్‌నగర్ నియోజకవర్గానికి మొదటి విడతలో అభ్యర్థి కరారు చేయలేదని, అభ్యర్థి ప్రకటనకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని, అందుకే గ్రామాల్లో కార్యకర్తలు నిరుత్సహ పడకుండా ప్రచారాన్ని ముందుగా ప్రారంభించడం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సీనియర్ నాయకుడు అందెబాబయ్య మీడియాకు వివరించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్ వద్ద బీజేపీ ప్రచార రథాలను అందెబాబయ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... షాద్‌నగర్ బీజేపీ అభ్యర్థిని ప్రకటించడంలో మరికొంత సమయం పడుతుందని, గ్రామాల్లో కార్యకర్తలు నాయకులు అసంతృప్తికి గురి కాకుండా ముందస్తుగా ప్రచారాలను ప్రారంభించి తమ వంతుగా పార్టీ శ్రేయస్సు కోసం గ్రామాల్లో తిప్పుతున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మరో సీనియర్ నాయకుడు సహితం తన ప్రచార వాహనాలను గ్రామాల్లో తిప్పుతూ ప్రచారం సహితం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ ఆశించిన మా నలుగురిలో టికెట్ ఎవరికీ వచ్చిన ఖచ్చితంగా అందరూ కలిసి పార్టీ గెలుపు కోసం పనిచేస్తామని, తమ మధ్య ఎలాంటి విబేదాలు లేవని ఆయన మీడియాకు తెలిపారు. పార్టీ గెలుపే లక్ష్యంగా తమంతా ఐక్యమత్యంగా ముందుకు వెళుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థులు కార్మికులపై వారి విధానాన్ని ప్రకటించాలి

- కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్.

షాద్‌నగర్, అక్టోంబర్ 27, (ప్రభాతవార్త) :

షాద్‌నగర్ నియోకవర్గంలో పారిశ్రామిక వాడ ఏర్పాడిన నాటి నుంచి ఇక్కడ వందలాది పరిశ్రమలు, వేలాది మంది కార్మికులు ఉపాది పొందుతున్నా కానీ స్థానికులకు మాత్రం ఉపాధి దొరకడం లేదని, అదేవిధంగా ఇతర రాష్ట్రాల వారితో వేట్టిచాకిరి చేయించుకొని ప్రమాదాలు జరిగిన పెద్దగా నష్టపరిహారం ఇవ్వకుండా ఆయా కంపెనీలు వ్యవహరిస్తున్నాయని కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మరీ ఇలాంటి యాజమాన్యాలపై అధికారులు సహితం పెద్దగా పట్టించుకోరని దీన్ని ఎవరు అడగటం లేదని ఆయన అన్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని ఆయన కోరారు. ఒక పక్క పారిశ్రామిక అభివృద్ధి చూసి సంతోషించాలో లేక స్థానికులకు చెప్పిన 70 శాతం ఉపాధి లేక, చట్టాలు అమలు కాక ఎవరూ పట్టించుకోక బాధపడాలో తెలియని పరిస్థితికి బాధపడాలో అర్థంకాని పరిస్థితి అని ఆయన బాధను వ్యక్తం చేశారు. ఇకనైనా కార్మిక చట్టాలను పక్కాగా అమలు చేసే విధంగా నాయకులు సహకరించాలని ఆయన కోరారు. ఈ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు వీటిపై స్పందించి కార్మిక వర్గానికి ఏమి చేస్తారో ఒక భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-ఎంపీపీ రవీందర్‌యాదవ్....

ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొత్తూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ పిలుపునిచ్చారు. కొత్తూర్ మండలంలోని ఇమ్మల్‌నర్వ నుంచి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కారు ర్యాలీని కేశంపేట రవీందర్‌యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. కార్యకర్తల చేతుల్లోనే ప్రజలు ఓట్లు ఉంటాయని చెప్పారు. ముఖ్యంగా మేనిఫెస్టోలోని అంశాలను ప్రతి గ్రామంలో ప్రచారం చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సిలిండర్‌ను రూ.400 ఇస్తారని ఈ విషయాన్ని ప్రజలందరికి వివరించాలన్నారు. కారు ర్యాలీ ఇమ్మల్‌నర్వ నుంచి ప్రారంభమై జేపీ దర్గా, వైఎంతాండ, సిద్దపూర్, ఎస్‌బిపల్లి మీదుగా పెంజర్ల నుంచి కొత్తూర్ వరకు చేరింది. ర్యాలీలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్యనాయకులందరూ పాల్గొన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మెండే కృష్ణ యాదవ్,ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు అజయ్ నాయక్, అరుణ, వడ్డే తులసమ్మ, బేగరి సత్తయ్య, సంతోష్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు బాలయ్య, మిట్టునాయక్, పెంటనోళ్ల యాదగిరి, రషీద్‌ఖాన్, సిరాజ్, గోపాల్‌నాయక్, లింగంనాయక్, మహేష్ ఉన్నారు.

కన్న తల్లిలాంటిది కాంగ్రెస్ పార్టీ : వీర్లపల్లి శంకర్

జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 27,(ప్రభాతవార్త):

కాంగ్రెస్ పార్టీ కన్న తల్లిలాంటిదని అందరిని ఒకేలా చూసుకుంటుందని ఆ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ముష్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు ఎక్కడ ఇబ్బందులు పడలేదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పెర్కొన్నారు. రాబోయే రోజులో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తామన్న ఆరు గ్యారంటి పథకాలు తప్పని సరిగా అమలు అవుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మోసం చేసిన పార్టీలను నమ్మె పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారి మెజారిటితో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం గ్రామంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ఎంపిటిసి రజిత వెంకటయ్య, అన్వర్, వేణుగోపాల్, గోర్బ్యనాయక్, ధామోదర్, తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంట సాగుపై రైతులకు అవగాహన

తలకొండపల్లి అక్టోబర్27,ప్రభాతవార్త :

యుఎస్ అగ్రి సీడ్స్ పత్తి విత్తనాలతోనే అధిక దిగుబడి వస్తుందని యుస్ అగ్రి సీడ్స్ టెరిటరీ సేల్స్ మేనేజర్ రాఘవరెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలంలోని మెదక్‌పల్లి గ్రామంలో రైతు శానమోని కృష్ణ పొలంలో వేసిన యుఎస్ అగ్రిసీడ్స్ కొత్త వంగడం యుస్ 704తో వచ్చిన పత్తి పంటపై గ్రామ రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా యుస్ అగ్రి సీడ్స్ ఫీల్డ్ డెవలప్ మెంట్ ఆఫీసర్ మల్లేష్ మాట్లాడుతూ...యుఎస్ 704 విత్తనం నాటిన రైతు పొలంలో ఒక చెట్టుకు 55-60 నుండి కాయలు మరియు గూడలు 15 నుంచి 20 రావడం వల్ల అధిక దిగుబడి వచ్చి రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారని వివరించారు.ఈ కార్యక్రమంలో నివారణపై రైతులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా రైతులు నకిలీ విత్తనాలు కాకుండా ప్రభుత్వంచే గుర్తింపు పొందిన కంపెనీ విత్తనాలను వాడాలని తెలిపారు.పత్తి పంట అయిపోయిన తరువాత జనవరి నెలలోనే పంటను తీసివేయాలని ,ఎండాకాలంలో లోతు దుక్కులు చేసుకోవాలని తర్వగా పత్తి పంట వచ్చే రకాలను వేసు కుంటే గులాబీ రంగు పురుగును అరికట్టవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో మెదక్‌పల్లి గ్రామ రైతులు యుఎస్ అగ్రిసీడ్స్ యుస్ 704 వేసిన రైతు శాన్మోని కృష్ణను శాలువాతో సన్మానించారు.మెదక్‌పల్లి గ్రామ రైతులు వంద మందికి పైగా పాల్గొని వారి సందేహాలను తీర్చికుని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా జీతభత్యాలను అందించాలి : సిఐటియు

మధ్యాహ్న బోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆర్డీఓకు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు సిఐటియు నాయకులు

కందుకూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త:

పెరిగిన పనిభారం మరియు పెరిగిన దరలకు అనుగుణంగా మధ్యాహ్న బోజన కార్మికులకు జీత బత్యాలను పెంచి ఇవ్వాలని కోరుతు శుక్రవారం సిఐటియు అద్వర్యంలో మద్యాహ్న బోజన కార్మికులు ఆర్డీఓ సూరజ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందించారు.

ధారూర్‌లో కారు జోరు

-ఊరూరా జనంతో ఎమ్మెల్యే మమేకం

నాగారం గ్రామంలో ప్రచారంలో మాట్లాడుతున్న మెతుకు ఆనంద్

ధారూర్ అక్టోబర్27,ప్రభాతవార్త :

ధారూర్ మండలంలోని బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచింది. వికారాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ మండల పరిధిలోని అంతారం, మోమిన్ కలాన్,మోమిన్ ఖుర్ద్,రాజాపూర్,నాగారం,కుమ్మరిపల్లి ,దోర్నాల్,మైలారం,తరిగోపుల ,నాగసాన్‌పల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాజీ మంత్రి చేసింది ఏమి లేదని అక్రమాల కేసులు తప్ప అభివృద్ధి చేసింది లేదని అన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేసింది ఏమి లేదు.పొరపాటున నమ్మితేఏ తెలంగాణ మళ్లీ అంధకారంలోకి వెళ్తోదందని పేర్కొన్నారు.రైతుబంధను ఇవ్వద్దని ఆపాలని చూస్తున్న కాసాయి కాంగ్రెస్ శాశ్వతంగా సగ పంపుదామని అన్నారు.రెండోసారి నన్ను ఆశీర్వదించి వికారాబాద్ గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుజాత వేణుగోపాల్ రెడ్డి,వైస్ ఎంపిపి విజయ్,రాష్ట్ర నాయకుడు వడ్ల నందు,మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,మండల సీనియర్ నాయకులు,మాజీ పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శులు కావాలి అంజయ్య,రాజు గుప్తా,మండల రైతు బంధు సమన్వయ కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవేందర్ నాయక్, మండల యువజన విభాగం అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,రైమతుల్ల ఖాన్,హాఫీజ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,ఆయా గ్రామాల పార్టీ కమిటీ అధ్యక్షుడు,కార్యకర్తలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో ఎన్నికల ప్రచారం

-మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్

కోట్‌పల్లి,అక్టోబరు 27, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పలు గ్రామాలల్లో శనివారం నాడు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మెతుకు అనంద్ ఎన్నికల ప్రచార కార్యక్రమాలల్లో పాల్గొంటున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ తెలిపారు. ఇందులో ఉదయం, 6;30, మల్‌చేట్‌పల్లితండా, 7, గంటలకు కంకణాలపల్లి, 8, గంటలకు కరీంపూర్,9,గంటలకు నాగసాన్‌పల్లి, 10, గంటలకు నాగసాన్ పల్లి తండా, 11, గంటలకు మోత్కుపల్లి, 12, గంటలకు మద్గుల్‌తండా, 12;30, గంటలకు బార్వాద్‌తండాలకు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

తాండూర్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురడం ఖాయం

-మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్

కోట్‌పల్లి మండల కేంద్రంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,

కోట్‌పల్లి,అక్టోబరు 27, ప్రభాతవార్త :

వచ్చే ఎన్నికల్లో తాండూర్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురడం ఖాయమని కోట్‌పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఇంటింటికి వేళ్ళి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో నాయకులు నక్కల బందయ్య, రవిగౌడ్, పతాంగె పాండు, ఉదయ్ కుమార్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రబుల్ షూటర్స్,సిపిఆర్,ఎంఎస్సార్

-ప్రత్యర్థి పార్టీల ఎత్తులకు పై ఎత్తులు

-ప్రతాప్ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డిల రాకతో పెరిగిన జోష్

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కు మద్దతుగా ప్రచార సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,వక్కన కూర్చున్న మామిడి శ్యాంసుందర్ రెడ్డి

నందిగామ అక్టోబర్27,ప్రభాతవార్త : ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీకి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డిలు పెద్దదికై పెద్దన్నల పాత్ర పోషిస్తున్నారు.ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేస్తూన్నారు.ఒవైపు ప్రత్యర్థులను కట్టడి చేస్తూనే మరోవైపు ప్రచారంలో దూకుడు పెంచి పార్టీ విజయావకాశాలను మెరుగు పరుస్తూ ట్రబుల్ షూటర్స్ గా మారిపోయారు.నమ్ముకున్న వాళ్ల కోసం ఆపద్భాందువుడిగా గుర్తింపుపొందిన వీర్లపల్లి శంకర్‌ను గెలిపించే బాధ్యతను భూజన వేసుకొని ప్రత్యర్థుల పార్టీలకు వణుకు పుట్టిస్తున్నారనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు.అన్న అంటే నేనున్నానని బరోసా ఇచ్చే ప్రతాప్ రెడ్డి ఒకవైపు సంచలనాత్మక రాజకీయాలకు తెరలేపడంలో ఆపరచాణుక్యునిగా పెరెన్నికగన్న లెజెండరీ డైనమిక్ లీడర్ మామిడి శ్యాంసుందర్ రెడ్డిలు బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీకి బలం చేకూరింది.మాకిక ఎదురు లేదని స్పీడు పెంచిన ప్రత్యర్థుల పార్టీలకు కళ్లేం వేసినట్లయింది.నువ్వా నేనా రీతిలో ప్రచారం కొనసాగించడంతో ఒక్క సారిగా వెడెక్కినట్లయింది.ఎది ఎమైనా ఆపద్భాంధవుల్లా ఇరువురు నేతలు సిపిఆర్,ఎంఎస్సార్‌ల రాకతో కాంగ్రెస్ కార్యకర్తలో జోష్ పెరిగింది.

నేడు ఘట్‌కేసర్‌లో దుర్గామాత శోభాయాత్ర

ఘట్‌కేసర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ పట్టణంలో శనివారం సాయంత్రం దుర్గామాత శోభాయాత్ర జరుగనుంది. ఎదులాబాద్ రోడ్డులో మహాంకాళీ దేవాలయం వద్ద కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, కార్తీక్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ఈనెల 15 నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాతను నవశక్తి రూపాలలో అలంకరించి నిత్యం కుంకుమార్చన పూజలు చేశారు. ప్రతియేటా ఇక్కడ దుర్గాదేవి ఉత్సవాలు, శోభయాత్రను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. శనివారం సాయంత్రం 6 గంటలకు దుర్గామాతను ఘనంగా ఊరేగించి ఎదులాబాద్ లక్ష్మీనారాయణచెరువులో నిమజ్జనం చేసేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఊరేగి ంపులో మిరుమిట్లు గొల్పే లైటింగ్, వివిధ రకాల బ్యాండ్‌మేళాలు, పలు కళాజాత బృందాలు, కళాకారుల ఆట, పాట, సాంస్కృతిక కార్యక్రమాలు, యువకుల నృత్యాల మధ్య అమ్మవారి శోభాయాత్ర నిర్వహిస్తామని నిర్వహకులు తెలిపారు.

బిఆర్ఎస్‌కు అడుగడుగున జన నీరాజనం

-సంక్షేమ పథకాలే పార్టీని మళ్లి గెలిపిస్తాయ్

-పాదయాత్రలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

ప్రజలకు అభివాదం తెలుపుతున్న ఎమ్మెల్యే

తాండూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త:

సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తాండూరు పట్టణంలోని వార్డుల పర్యటనకు శ్రీకారం చుట్టారు.ముందుగా పాత తాండూరులోని కోటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పర్యటిస్తు నిజాం షాహి దర్గాలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నికల మెనిపెస్టోను చూసే అడుగడుగున జనాలు నీరాజనాలు పలుకుతున్నారని అన్నారు.ప్రచారంలో ప్రజలు చూపిస్తున్న ఆదరణ చూస్తే బంపర్ మెజార్టీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తంచేశారు.ప్రతి కార్యకర్తతో పాటు స్థానిక ప్రజలు వేల సంఖ్యలో రావడం చూస్తుంటే ఇది ఎన్నికల ప్రచారంలాగ లేదని, విజయోత్సవ ర్యాలీని తలపిస్తుందని అన్నారు. అడుగడుగున గులాబి జెండాలతో తాండూరు పట్టణమంతా నిండిపోవడం చూస్తుంటే గెలుపు ఖాయమై పోయిందని ఇక భారీ మెజార్టీతో సత్తా చూపిద్దామని అన్నారు. మన సంక్షేమ పథకాలతో పదేళ్ళలోనే దేశంలోనే నెంబర్‌వన్ అభివృద్ధి సాధించామని అన్నారు. అబద్ధపు మాయమాటలు చెప్పి కర్ణాటకలో గెలిచిన కాంగ్రెస్‌ను ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని ఆరోపించారు. కర్ణాటక ప్రజలు ఎంతో ఆవేదనతో ఆందోళన చేపట్టడం మీరంతా గమనించాలని అన్నారు. చరిత్రలో ఎవ్వరు చేయని అభివృద్ధిని మన తాండూరులో చేసి చూపించానని, మరొక్కసారి ఆశీర్వదిస్తే అంతకు మించి రెట్టింపు అభివృద్ధిని చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతిమణి ఆర్తీరెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్, రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజుగౌడ్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించండి : ఎమ్మెల్యే ఆనంద్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మర్పల్లి అక్టోబర్ 27 ప్రభాతవార్త :

ప్రజాసంక్షేమం గ్రామాల అభివృద్ధి జరుగాలంటే మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డా ఆనంద్ అన్నారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలోని కల్‌ఖోడా షాపూర్ దమస్తాపూర్ భుచన్‌పల్లి గ్రామాల్లో అయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు గ్రామాల్లో రాలీలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ... సంవత్సరాల తరబడి పాలించిన కాంగ్రేస్ పార్టీ చేయని అభివృద్ధి 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ సాదించిందని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఇంటికి డబ్బు సంక్షేమ పతకాలు అందాయని అన్నారు వికారాబాద్ లో తన ఆయంలోనే ప్రభుత్వ డిగ్రి కాలేజ్ మెడికల్ కాలేజ్ మంజూరి జరిగాయన్నారు కాంగ్రేస్ పాలకులు కుర్చీల కోసం గొడవలు తప్ప ఒరగబెట్టింది ఏమి లేదన్నారు రైతులకు సంవత్సరానికి పట పెట్టుబడి కోసం రైతుబంధు ఇస్తుంటే కాంగ్రేస్ వారు అడ్డుకునే ప్రయత్నం చేస్తునారని కాంగ్రేస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్ని పుష్కాకి అవ్వడం ఖాయమన్నారు రాష్ట్రం అభీవృద్ధి చెందుతు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆయన కోరారు జడ్పిటీసి మదుకర్ ఎంపీపీ లలితారమేశ్ ఉపాధ్యక్షులు మొహన్‌రెడ్డి పార్టీఅధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ప్రభాకర్‌గుప్తలు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ ఆయంలోనే ఆనుబంద గ్రామాలు గిరిజన తాండాలు గ్రామ పంచాయితీలుగా మారంతోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి నోసుకుంటున్నాయని అన్నారు వృద్ధాప్య వితంతువు ఒంటరి మహిళ దివ్యాంగులకు పెన్షన్ రైతుబందు రైతు భీమ కళ్యాణ లక్ష్మి దళితబందు బీసి మైనార్టి బందు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని వారు అన్నారు మండల యువజన నాయకులు మదు మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటు మచ్చలేని నాయకునిగా ఉన్నా మన ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కల్‌కోడా శాపూర్ తాండాల్లో అభీవృద్ధి పనులు జరుగలేదని కొందరు ఎమ్మెల్యేను అడ్డుకున్నారు.యువజన నాయకులు పంచలింగాల్ కాంగ్రేస్ నాయకుడు శంకర్ తన అనుచరులతో ఎమ్మెల్యేఅద్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు ఈసమావేశంలో నాయబ్‌గౌడ్ అశోక్ వెంకటేశం పలువురు సర్పంచ్‌లు ఎంపిటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వచ్చేది ఇందిరమ్మ పాలనే

-ఎన్కెపల్లిలో కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు,రామ్మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

పూడూరు మండలం ఎన్కెపల్లిలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి,మాజీమంత్రి ప్రసాద్‌కుమార్,తదితరులు

పూడూరు. అక్టోబర్ 27, ప్రభాతవార్త :

రాష్ట్రంలో జరిగే శాసనసభ ఎన్నికల్లో వచ్చేది ఇందిరమ్మ పాలననేనని వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు,పరిగి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టి రామ్మోహన్‌రెడ్డి,మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్‌లు ధీమావ్యక్తం చేశారు.శుక్రవారం మండలం పరిధిలోని ఎన్కెపల్లి,దేవనోనిగూడ గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్‌ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ జుబ్బురు రాములు తన అనుచరులు సుమారు 150మంది కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు,మాజీమంత్రి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు.రాష్ట్రంలో అధికారం చేపట్టి తొమ్మిదిన్నర సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటి వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం,నిరుపేదలకు గతంలో ఇస్తామన్న ఇండ్లు,మూడెకరాల భూమి, రైతులకు రుణమాఫీ ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు.ఇప్పటికీ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే కనబడుతుందని,తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతులకు రూ.2 లక్షల కుణమాఫీ,పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రూ.5లక్షలతో ఇళ్లను నిర్మిచి ఇస్తామని, ఉద్యమకారులకు ఇంటిస్థలం,యువ వికాసం ద్వారా విద్యార్థులకు రూ.5 లక్షల భరోసాకార్డు,తెలంగాణ ఇంటర్ నేషనల్‌స్కూల్,చేయూత ద్వారా రూ.4వేల నెలవారి పించన్,రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ భీమా పథకాలను ఇవ్వనున్నట్లు తెలిపారు.మహాలక్ష్మీ ద్వారా మహిళలకు ప్రతినెల రూ.2 వేల 5వందలు, రూ.500కేగ్యాస్ సిలిండరు,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,రైతు భరోసా కింద ఏటా రూ.15వేలు రైతులు,కౌలు రైతులకు,రూ.12వేలు వ్యవసాయ కూలీలకు,వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని వివరించారు.పేదలకు పంచిన అసైన్‌మెంట్ భూములను రైతుల అవసరాలకోసం అమ్ముకునే విధంగా నిబంధనలు సవరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,పూడూరు మండల పిఎసిఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి.పార్టీ సీనియర్ నాయకులు కడుమూరి ఆనందం,పట్లోళ్ల రఘునాథ్‌రెడ్డి,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు కండ్లపల్లి శ్రీనివాస్,పెంటయ్య, శ్రీనివాస్‌రెడ్డి,మండల పార్టీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ గుప్తా,నరేందర్,ఆర్ క్రిష్ణ,పలు గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు,సొసైటి డైరెక్టర్లు ఆయా గ్రామాల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దుద్దాగు దళితుల భూముల జోలికి వస్తే సహించం

-సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్

దుద్దాగు గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించిన సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్

చేవెళ్ళ, అక్టోంబర్ 27, ప్రభాతవార్త

దుద్దాగు గ్రామంలోని దళితుల భూముల జోలికి వస్తే మాత్రం సహించేదిలేదని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ హెచ్చరించారు. శుక్రవారం చేవెళ్ల మండలం తలారం గ్రామ పంచాయతీ అనుబంద గ్రామమైన దుద్దాగులోని దళితుల రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ 1950 సంవత్సరం నుండి దళితులు కబ్జాలో ఉండి భూములను సాగుచేసుకుంటు జీవనం సాగిస్తున్నారని, రియలన వ్యాపారులు కోందరు రికార్డులను కోనుగోలు చేసి కబ్జాలో ఉన్న రైతులను ద్రౌజన్యంగా వెళ్లగోట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.తాతల కాలం నుండి సాగుచేసుకుంటున్నభూములను తీసుకుని దళితులను బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. దరణిలో కబ్జా కాలంను తిసివేయడంతో పట్టాదారులకు హక్కులను కల్పించిన ప్రభుత్వం దినిని అసరగా చేసుకుని రియల్ వ్యాపారులు రైతులను బేదిరిస్తే మాత్రం సహించేదిలేదన్నారు.తరతారలు సాగు చేసుకుంటున్న భూమరులను రైతులకు హక్కులను కల్పించాలన్నారు. అధికార పార్టీ అండదండలతో కోందరు నాయకులు రియల్ వ్యాపారులతో చెతులు కలిపి రైతులను మోసం చేయాలిని చూస్తే పెద్దఎత్తున అందోళన చేస్తామన్నారు. రైతులకు పట్టాలను ఇచ్చేవరకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాజీ పిఎసిఎస్ చైర్మన్ మదుసూదన్‌రెడ్డి, సిపిఎం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ అల్లి దేవేందర్, తల్లారం గ్రామ సర్పంచ్ సురేందర్, గ్రామ కార్యదర్శి నర్సింహ,శ్రీనివాస్,పెంటయ్య రైతులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని భారీ మోజార్టీతో గెలిపించాలి

-మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కొడంగల్,అక్టోబర్ 27ప్రభాతవార్త : కొడంగల్ నియోజకవర్గం నుంచి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని ఈ సారి ఎన్నికల్లో భారీ మోజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డిలు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని చిట్లపల్లి,రుద్రారం తదితర గ్రామాల్లో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,న్యాయవాది మధుసుదన్‌రెడ్డిలతో కలిసి గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి మాట్లాడుతు కాంగ్రేస్ ప్రకటించిన 6 గ్యారెంటీలపై ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో ఈ సారి కాంగ్రేస్ గాలి వీస్తున్నదని,కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలు ప్రజల్లో భరోసా కలిగిస్తున్నదని పేర్కొన్నారు.ఇందుకుగాను రేవంత్‌రెడ్డిని ఈ సారి ఎన్నికల్లో భారీ మోజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రేస్ పార్టీలో చేరికలుః

బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రేస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతుంది.శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డిల సమక్షంలో కొడంగల్ మున్సిపల్ కోఅప్షన్ సభ్యులు మునీర్,ప్యాలమద్ది గ్రామ మాజీ సర్పంచ్ పార్వత్‌రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్ హమీద్,లతో పాటు లక్ష్మిపల్లి,రుద్రారం,దుద్యాల మండలం హకీంపేట్,కోస్గీ మండలం బోగారం గ్రామానికి చెందిన సుమారు 100 మంది కాంగ్రేస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు ఎండీ.యుసుఫ్,నందారం ప్రశాంత్,మురారి వశిష్ట తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

గ్రామాలను అభివృద్ధి చేసిన బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి

-బిఆర్ఎస్ ఎంపిటీసి తిరుపతయ్య,నాయకులు మల్లేష్‌గౌడ్

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న నాయకులు.

బొంరాస్‌పేట్,అక్టోబర్27,ప్రభాతవార్త ః తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో ప్రజలు గ్రామాలను అభివృద్ధి చేసిన బిఆర్ఎస్‌పార్టీని ఆశీర్వదించాలని ఎంపిటీసి తిరుపతయ్య,నాయకులు మల్లేష్‌గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు.60 సంవత్సరాల్లో చేయనిఅభివృద్ధి కేవలం 10 సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు.రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు,రైతుభీమా,వృద్ధులు,మహిళాలకు పెన్షన్లు పెంపు, దళితబంధు,బిసిబంధు,గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటు వేసి కొడంగల్ ఎమ్మేల్యేగా పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్‌సిసెల్ అధ్యక్షులు వెంకటయ్య, ఉపసర్పంచ్ వెంకటయ్య,ఎస్‌కే జలీల్,అంజిల్‌రెడ్డి,గోపాల్, నర్సిములు గౌడ్,అంజయ్యగౌడ్,వార్డుసభ్యులు రాజేందర్‌సింగ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి : తహసీల్దార్ కిషన్

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్, ఎస్ఐ

పెద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:

శాసనసభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తహసిల్దార్ కిషన్, ఎస్ఐ కాశీనాథ్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల పరిధిలోని గిర్మాపూర్, గొట్లపల్లి, ఇందూరు, ఆత్కూర్, అడ్కిచెర్ల, ఊరెంటితాండా, జైరాంతాండా, బాయిమీదితాండా, పాషపూర్, తట్టెపల్లి, హన్మాపూర్ గ్రామాల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని ఆరాతీశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అధికారులకు కావలసిన సదుపాయాలు కల్పించెందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల నిబంధనలను ఉల్లంగించిన, ఎవరైన చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని ప్రయత్నించిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శాంతియుత వాతవరణంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాన్నను భారీ మెజార్టీతో గెలిపించండి

గిరిజన అవ్వతో ముచ్చటిస్తున్న అనన్య

ధారూర్ అక్టోబర్27,ప్రభాతవార్త : నాన్నను భారీ మెజార్టీతో గెలిపించండి అని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని రాజపూర్,మెమిన్ కలన్,మోమిన్ ఖుర్ద గ్రామంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బంగారు తెలంగాణ చేస్తానన్న కెసిఆర్ తన కుటుంబ బతుకును బంగారుగా మార్చుకున్నారని విమర్శించారు.ప్రజల సమస్యలు ఏనాడు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,మాజీ జడ్పిటిసి రాములు,ఎంపిటిసి బస్సప్ప,బాబా ఖాన్,పార్టీ కార్యకర్తలు,ప్రజలు,పాల్గొన్నారు.

భర్త గెలుపు కోసం భార్య ప్రచారం

-మళ్లీ వ